## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 208 శుక్రవారం, ఫిబ్రవరి 28, 2025 ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


## 9 గంటల పాటు పోసానిని ప్రశ్నించిన పోలీసులు



ఓబులవారిపల్లె పీఎస్‌లో పోసానిని విచారించిన పోలీసులు

ఎస్పీ విద్యాసాగర్ ఆధ్వర్యంలో విచారణ

రైల్వేకోడూరు కోర్టుకు తరలించి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచిన పోలీసులు

## చంద్రబాబునాయుడును కలిసిన పీటీ ఉషా



2029లో జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు అవకాశమివ్వాలని కోరిన సీఎం

క్రీడా విధానం, అథ్లెట్లకు శిక్షణపై చర్చించినట్లు వెల్లడి

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కేంద్రం కోసం మద్దతు కోరినట్లు తెలిపిన చంద్రబాబు



## రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తిచేస్తాం

కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొస్తాం

సహాయ చర్యలు చివరిదశకు చేరుకున్నాయి

ప్లాస్మా, గ్యాస్ కట్టర్లతో టీబీఎం కట్ చేయిస్తాం

టన్నెల్ వద్ద మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యలు

కన్నీరుమున్నీరవుతున్న బాధిత కుటుంబాలు

ఎవరూ సమాచారమివ్వడం లేదని తీవ్ర ఆవేదన

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26 : ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్‌ను రెండు రోజుల్లో పూర్తి చేస్తామని భారీ నీటిపారుదలశాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సహాయ చర్యలను వేగవంతం చేసినట్టు చెప్పారు. అత్యాధునిక టెక్నాలజీ పరిజ్ఞానాన్ని వినియోగించి సహాయ బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని వెల్లడించారు. రెస్క్యూ టీమ్‌లు రెండు రోజుల్లో టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కార్యాచరణం సిద్ధం చేశామని వివరించారు. బుధవారం

(మిగతా 2వ పేజీలో)

## ఎమార్ వివాదాల పరిష్కారానికి మరో కమిటీ

### సంస్థ ప్రతినిధులతో సీఎం రేవంత్ సమావేశం



హైదరాబాద్, ఫిబ్రవరి 27 : ఎమార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీని ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, చార్జీషీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన అధికారులను కోరారు. వివిధ కేసుల కారణంగా పెండింగ్‌లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలని కోరుతూ ఎమార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో గురువారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. చర్చల సందర్భంగా ఎమ్మార్ వ్యవహారానికి సంబంధించిన అంశాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. 2003లో దుబాయ్‌కి చెందిన ఎమార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టేందుకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నట్టు వివరించారు. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో

(మిగతా 2వ పేజీలో)



## ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను తరలించుకుపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆపడం లేదు: హరీశ్

బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తుంటే రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని విమర్శ

కృష్ణా జలాలపై బీఆర్ఎస్ ఫిర్యాదు తర్వాతే కేఆర్ఎంబీ వద్ద ఫిర్యాదు చేశారన్న హరీశ్ రావు

ఎస్ఎల్‌బీసీ సొరంగంలోకి తమను అనుమతించలేదన్న హరీశ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోతోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. మన నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుంటే అధికార కాంగ్రెస్ పార్టీ ఈ అన్యాయాన్ని అడ్డుకోవడం లేదని ఆయన విమర్శించారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం లేదని అన్నారు. కృష్ణా జలాలపై తాము నిలదీసిన తర్వాతే కేఆర్ఎంబీ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశారని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలోకి హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అనుమతించలేదు. ఈ నేపథ్యంలో వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని

(మిగతా 2వ పేజీలో)



విశాఖ గీతం యూనివర్సిటీలో

## మార్చి 5,6 తేదీల్లో కెరీర్ ఫెయిర్

నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహణ

10వేల మంది యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు

కెరీర్ ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేశ్

## విఫలమైతే క్షమాపణలు కుంభమేళా బ్లాగ్‌లో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ:'మహా కుంభమేళా పరిపూర్ణమయ్యింది. ఏకత్వాన్ని చాటే ఈ మహాయజ్ఞం సుసంపన్నమయ్యింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా 140 కోట్ల దేశ ప్రజల ఆధ్యాత్మిక చింతనకు ఆలంబనగా నిలిచింది. ఇంతటి భారీ కార్యక్రమంలో తాము భక్తులకు సేవలు అందించడంలో విఫలమైతే క్షమాపణలు' అని ప్రధాని మోదీ మహాకుంభ్ ముగిసిన సందర్భంగా తన బ్లాగ్‌లో రాశారు.

**ఐక్యతకు ప్రతీక**

మహాకుంభ్‌కు సంబంధించి మోదీ ఈ బ్లాగ్‌లో పలు విషయాలు ప్రస్తావించారు. 2024, జనవరి 22న తాను అయోధ్యలోని రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో దేవుని భక్తితో కూడిన దేశభక్తి గురించి మాట్లాడానని బ్లాగ్ మొదట్లో ప్రధాని మోదీ

(మిగతా 2వ పేజీలో)







# బ్రిటిష్ కాలం నుండి గంగమ్మ తల్లికి భారీ బందోబస్తు మధ్య జాతర



- రాయలసీమలోనే అతిపెద్ద జాతర శ్రీ అనంతపురం గంగమ్మ జాతర
- భక్తుల కోరికలను తీర్చే కొంగుబంగారం గంగమ్మ తల్లి
- 27 రాత్రి గొల్లపల్లి గంగమ్మ జాతరకు రాక
- 28న చాగల గుట్టపల్లిలో జాగరణ
- మార్చి 1న పెద్ద తిరుణాల రెండున మైలు తిరుణాల
- జాతరకు రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాక



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 27**

అమ్మలగన్న అమ్మ దివ్య మంగళ స్వరూపిణి, భక్తుల కొంగు బంగారం, శక్తి స్వరూపిణి, దుష్ట శిక్షణ శిష్య రక్షణ అయినా శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతర మార్చి ఒకటి రెండు తేదీల్లో అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర జరుగుతుంది రాయలసీమలోనే పేరుగాంచినటువంటి జాతర శ్రీ అనంతపురం గంగమ్మ జాతర చాగల గుట్టపల్లెలో లో 28వ తేదీన జాగరణ జరిగిన తర్వాత మార్చి ఒకటిన ఉదయాన్నే అనంతపురం గంగమ్మ జాతర ప్రారంభమవుతుంది ఉదయం 3 గంటల నుంచి గంగమ్మకు వరపడేవాళ్లు, జంతు బలులు ఇచ్చే వాళ్ళు, నైవేద్యాలు ఇచ్చే వాళ్ళు ఏడు కిలోమీటర్ల వేరా రోడ్లంతా గంగమ్మ భక్తులతో నిండిపోయి ఉంటుంది, చాందిని బండ్లు, కుంకుమ బండి, నీలం బండ్లు, తో సుదూర ప్రాంతాల నుండి గంగమ్మ జాతరకు వచ్చి మొక్కులు తీర్చుకుంటూ ఉంటారు ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినం అయిపోయిన మరుసటి రోజు నుండి జాతర అవుతుంది ప్రారంభమవుతుంది

### అనంతపురం గంగమ్మ చరిత్ర

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి మొదట అనంతపురం నుండి బయలుదేరిన గంగిరెడ్డుల గోనెసంచిలో ఉన్న తల్లి ఊరువాడలో దాటుకుని ప్రస్తుతం దేవళం ఉన్న ప్రాంతంలో కొలువుదీరినది కొద్దిరోజుల తర్వాత పేరం పల్లెకు చెందిన తిమ్మిరెడ్డి ఉత్తారెడ్డి ఆయన మామిడి తోటకు కంపన కంచ గా వేయడం కోసం కంపను తొడుగులు తొడుగులుగా చేసి కూలీలతో తోలినాడు ఒక తొడుగును ఎంతమంది కూలీలు, ఎద్లు లాగినా కూడా ఆ తొడుగు కదల్లేదు ఉత్త రెడ్డికి చెప్పగా 7, 8 గాండ్లు ఎద్దులు కట్టి లాగినా తొడుగురాలేదు సాయంత్రం అయిపోగా ఆయన ఇంటికి వెళ్లి నిద్రపోయాడు కలలో గంగమ్మ వారు కనపడి నేను ఆ తొడుగు కింద ఉన్నాను ఆ కంపెనీ తొలగించి నాకు దేవళం కట్టమని చెప్పినది, గొల్లపల్లి కి చెందిన చెల్లు వంశీయులు నాకు పూజారులుగా ఉండాలని కోరినది చెల్లు వంశంలో మగసంతానం లేకపోవడం వలన మాకు మగసంతానం కావాలని వారు కోరగా మగసంతానం ఏర్పడినది ఆయనకు మెలకువ వచ్చి ఉదయాన్నే పసుపు కుంకుమతో పూజించి, నారికేళం సమర్పించి కంప తొడుగులు తొలగించగా అమ్మవారు రాయి రూపంలో దర్శనం ఇచ్చినది ఇప్పుడున్న దేవాలయం అదే తొడుగున్న ప్రాంతంగా చెప్పుకుంటుంటారు అక్కడే దేవళం కట్టించి పూజలు చేస్తున్నారు అప్పటినుంచి ప్రతి ఏటా చాగల గుట్టపల్లి అమ్మవారి ఇంటి నుంచి మెట్టి ఇంటికి వచ్చిన ప్రతియేటా జాతర జరుగుతుంది

### జాతర కు వచ్చు మార్గాలు

కడప చిత్తూరు జాతీయ రహదారి రామాపురం నుంచి, మరియు చిట్లూరు దగ్గర నుంచి జాతరకు రావచ్చు, లక్కిరెడ్డిపల్లె,మర్రి చెట్టు దగ్గర నుంచి జాతరకు చేరుకోవచ్చు జాతర కోసం ప్రత్యేకమైనటువంటి బస్సులను అన్ని జిల్లాల నుంచి ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను నడుపుతుంది

### చేయవలసిన అభివృద్ధి పనులు

1. లక్కిరెడ్డిపల్లె మర్రిచెట్టు దగ్గర ముఖద్వారం,
2 అమ్మవారి నీటి కొలను
3 చిట్లూరు వద్ద ముక్కు ద్వారం
4 ఆలయం పరమటి వైపున గాలిగోపురం
5 ఆలయ భూమి చుట్టూ ప్రహరీ గోడ

### చేసిన అభివృద్ధి పనులు

ఆలయ ప్రహరీ గోడకు రంగులు, గాలిగోపురానికి రంగులు, క్యూలైన్ మార్పు, ఆలయ పరిసర ప్రాంతాలు శానిటైజర్, ఆలయ ప్రాంగణంలో చెట్ల పెంపకం, ఆలయ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు రాళ్లు తొలగింపు వేసిన రెండు బోర్లలో నీరు పడ్డవి

### భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం ఆలయ ఈవో కే శ్రీనివాసులు



గంగమ్మ జాతరకు వచ్చేటటువంటి భక్తులందరికీ అన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఆలయ ప్రధాన కార్యనిర్వహణ అధికారి తెలియజేశాడు నీటి సదుపాయం, స్త్రీలకు మరుగుదొడ్లు, రవాణా, వైద్య సదుపాయం అందరికీ అందుబాటులో ఉంచుతామని తెలియజేశాడు దాదాపు 300 మంది పోలీసులతో భారీ బందోబస్తు మధ్య జాతర జరుగుతుందని తెలియజేశాడు

### మార్చి 1న బండలాగుడు పోటీలు

ప్రతి యేట జాతర రోజున అఖిలభారత ఒంగోలు గిత్తల తో బండలాగుడు పోటీలు జరుగుతాయని కృష్ణారెడ్డి తెలియజేశాడు ఈసారి కూడా మార్చి 1న ఒంగోలు గిత్తలతో బండలాగుడు పోటీలు నిర్వహిస్తామని గెలుపొందిన మొదటి బహుమతికి లక్ష రూపాయలు రెండవ బహుమతి 80000 మూడో బహుమతి 60000 నాలుగో బహుమతి 40000 ఐదవ బహుమతి 20000 ఆరో బహుమతి 10000 లు ఇస్తామని తెలియజేశారు

### 35 ఎకరాల గంగమ్మ మన్యం భూమి

18 వ శతాబ్దం నుండి అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థానానికి 35 ఎకరాలు వరకు భూమి ఉన్నది గంగమ్మను దర్శించుకున్న వారికి అంతా మంచే జరుగుతుంది

# విఫలమైతే క్షమాపణలు

## ::: కుంభమేళా బ్లాగ్‌లో ప్రధాని మోదీ

పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాకు దేవుళ్లు, దేవతలు తరలివచ్చారు. సాధువులు, మహాత్ములు, పిల్లలు, వృద్ధులు, మహిళలు, పురుషులా ఇలా అందరూ కలసివచ్చారు. కుంభమేళా నేపథ్యంలో దేశంలోని చైతన్యశక్తిని మనమంతా చూశాం. ఈ మహా కుంభమేళా ఐక్యతకు ప్రతీక. ఈ పండుగ 140 కోట్ల దేశవాసుల నమ్మకానికి ఆలంబనగా నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు.

### ఆశ్చర్యపోయిన ప్రపంచం

గత 45 రోజులుగా ప్రతిరోజూ, దేశంలోని ప్రతి మూల నుండి లక్షలాది మంది సంగమతీరం వైపు ఎలా కదులుతున్నారో చూశాను. గంగా, యమున, సరస్వతి నదుల సంగమంలో స్నానం చేస్తున్నప్పుడు ప్రతి భక్తునిలోనూ ఉత్సాహం శక్తి, విశ్వాసం తొణికిసలాడింది. ప్రయాగ్‌రాజ్(%ూతీఝఱస్త్రతీఝయ%)లో జరిగిన ఈ మహా కుంభమేళా ఆధునిక యుగంలోని విధాన నిపుణులకు ఒక కొత్త అధ్యయన అంశంగా మారింది. యావత్ ప్రపంచంలో ఇంత పెద్ద ఉత్సవం ఎక్కడా జరగనే లేదు. దీనికి సమానమైన ఉదాహరణ మరొకటి లేదు. ఒకే నది ఒడ్డున, త్రివేణి సంగమం తీరంలో కోట్లాది మంది స్నానం చేయడాన్ని చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. ఈ కోట్లాది మందికి అధికారిక ఆహ్వానం లేదు.. ముందస్తు సమాచారం కూడా లేదు. అయినా మహా కుంభమేళాకు తరలివచ్చారు. పవిత్ర సంగమంలో స్నానం చేసి గంగామాత ఆశీర్వాదాలు అందుకున్నారు. వీటికి సంబంధించిన దృశ్యాలను ఎప్పటికీ మరిచిపోలేను. సంతృప్తితో నిండిన ఆ భక్తుల ముఖాలే నిత్యం కనిపిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

### కొత్త రికార్డులు

మహా కుంభమేళాలో స్నానం చేసేందుకు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నవారి సంఖ్య కొత్త రికార్డులను సృష్టించింది. కుంభమేళా నుండి తిరిగి వెళ్లినవారు వారితో పాటు ఈ పుణ్య జలాలను తమ ప్రాంతాలకు తీసుకువెళ్లి, లక్షలాది మంది చేత కుంభస్నానం చేయించారు. ఇది గత కొన్ని దశాబ్దాలలో ఇంతకు ముందెన్నడూ జరగని ఉదంతం. ప్రయాగ్‌రాజ్‌కు ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. అధికారులు మునుపటి కుంభమేళా అనుభవాల ఆధారంగా నూతన ప్రణాళికను రూపొందించారు. అమెరికా జనాభా(%ఖూజూశీజూబశ్రీఅశీఅ%)కు దాదాపు రెట్టింపు జనాభా ఈ ఐక్యతా కుంభమేళాలో పాల్గొని స్నానాలు చేశారు.

### దేశంలోని ప్రతీ భక్తుడూ భాగస్వామి

ఈ మహా కుంభమేళా భారతదేశ జాతీయ చైతన్యాన్ని బలోపేతం చేసింది. 144 ఏళ్ల తర్వాత జరిగిన ఈ మహా కుంభమేళా భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఇది అభివృద్ధి చెందిన భారతదేశం అందించిన సందేశంగా





నిలిచింది. దేశంలోని ప్రతి భక్తుడు ఈ మహా యాగంలో భాగస్వామి అయ్యాడు. భారతదేశం అందించిన ఈ మరపురాని దృశ్యం కోట్లాది మందిలో ఆధ్యాత్మికతను పెంపొందించింది. నాడు బాలుడి రూపంలో శ్రీకృష్ణుడు తన తల్లి యశోదకు తన నోటిలో విశ్వాన్ని చూపించాడు. అదేవిధంగా ఈ మహా కుంభ్ ప్రపంచానికి భారతీయులు అపార శక్తి రూపాన్ని చూపింది.

### భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనం

ఉత్తరప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞతలు

ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులభం కాదు. అయితే నేను గంగా, యమున, సరస్వతి మాతలను ప్రార్థించాను. పూజలలో ఏదైనా లోపం ఉంటే, క్షమించమని కోరాను. భక్తులకు సేవ చేయడంలో విఫలమైతే, క్షమాపణలను కోరుతున్నాను. ఈ ఐక్యతా మహా కుంభమేళాలో కోట్లాది మందికి సేవ చేసే భాగ్యం భక్తి ద్వారానే సమకూరింది. పారిశుధ్య కార్మికులు, పోలీసులు, నావికులు, డ్రైవర్లు.. ప్రతి ఒక్కరూ ఈ మహా కుంభ్‌ను విజయవంతం చేయడానికి నిరంతరం సేవలు అందించారు. ప్రయాగ్‌రాజ్ ప్రజలు ఈ 45 రోజుల్లో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ ఇక్కడికి వచ్చే భక్తులను ఆదరించారు. ఉత్తరప్రదేశ్(%ఖ్శుతీ ూతీఱసవంష్త్ర%) ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మహా కుంభమేళా దృశ్యాలను చూసినప్పుడు నా మనసులో మెదిలిన భావాలు మరింత బలపడ్డాయి. దేశ ఉజ్వల భవిష్యత్తుపై నా నమ్మకం అనేక రెట్లు పెరిగిందని ప్రధాని మోదీ ఈ బ్లాగ్‌లో రాశారు.

# చంద్రబాబును కలిసిన పీటీ ఉషా

**2029లో జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు అవకాశమివ్వాలని కోరిన సీఎం**

**క్రీడా విధానం, అథ్లెట్లకు శిక్షణపై చర్చించినట్లు వెల్లడి**

**స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కేంద్రం కోసం మద్దతు కోరినట్లు తెలిపిన చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష సమావేశమయ్యారు. 2029లో ఆంధ్రప్రదేశ్ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని ఆమెను కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా వెల్లడించారు. ఉండవల్లిలోని తన నివాసంలో పీటీ ఉషతో నూతన క్రీడా విధానం, అథ్లెట్లకు శిక్షణపై చర్చించినట్లు ముఖ్యమంత్రి 'ఎక్స్' వేదికగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కేంద్రాన్ని తీసుకురావడంలో పీటీ ఉష సహకారం కోరినట్లు ఆయన పేర్కొన్నారు. అమరావతిలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు అవకాశాలు కల్పించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# 9 గంటల పాటు పోసానిని ప్రశ్నించిన పోలీసులు

ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళి విచారణ ముగిసింది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ ఆధ్వర్యంలో సుమారు 9 గంటల పాటు పోసానిని విచారించారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు ఆయన దాటవేసే ప్రయత్నం చేసినట్లు సమాచారం. విచారణ అనంతరం పోలీస్ స్టేషన్‌లోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రైల్వే కోడూరు కోర్టుకు తరలించి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. పోసాని కృష్ణమురళిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిన్న హైదరాబాద్‌లో అరెస్టు చేసి, ఆంధ్రప్రదేశ్‌కు తరలించిన విషయం తెలిసిందే.

# రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తిచేస్తాం

ఎస్ఎల్‌బీసీ క్యాంప్ కార్యాలయం వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ మల్లురవి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితో కలిసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎస్-ఎల్‌బీసీ ప్రమాదంలో చిక్కుకున్న వారి ప్రాణాలను రక్షించేందుకు దేశంలోని టన్నెల్ నిష్ణాతులందరినీ రప్పించామని, అత్యాధునిక సదుపాయాలు ఉపయోగిస్తున్నామని తెలిపారు. వారి సేవలను వినియోగించుకుని సహాయ చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ప్రాణాలపై ఆశలు వదులుకోలేదని, వారిని సజీవంగా బయటకు తీసుకురావాలన్న ఆశతో సహాయ చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. టన్నెల్‌లో ప్రమాద ఘటన ప్రాంతంలో 15 ఫీట్ల ఎత్తు 200 మీటర్ల మేర బురద పేరుకుపోయి ఉండడంతో సహాయ చర్యలు నెమ్మదించాయని తెలిపారు. టన్నెల్‌లోని నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తొలగించడం ద్వారా టీబీఎం ముందుభాగానికి చేరుకోనున్నట్టు చెప్పారు. టీబీఎం చివరి భాగాలను గ్యాస్, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్టు వివరించారు.

# పట్టభద్రులందరూ స్వేచ్ఛగా ఓటెయ్యాలి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి. 27.

గుడివాడ ఎస్పిఎస్ మున్సిపల్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో... ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే రాము. మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము. పట్టభద్రులందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. 9 గంటల తర్వాత వేగంగా పోలింగ్ జరగడం సంతోషకరం. ఓట్లు వేసేందుకు పట్టభద్రులు క్యూ లైన్లలో బారులు తీరారు ఈ ఎన్నిక ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యం.... చైతన్యవంతులైన విద్యావంతులు పనిచేసే వారికి మద్దతుగా నిలవాలి. పట్టభద్రులందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి... తమలోని చైతన్యాన్ని చూపాలి. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావాలన్నా... జాబ్ క్యాలెండర్ రావాలన్న ఎవరి ద్వారానో పట్టభద్రులు గుర్తించాలి. మన తరుపున పోరాడుతూ... మన కష్టాలపై మాట్లాడే వ్యక్తికి ఓటు వేయండి. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకురాలు నూకాలమ్మ, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పార్టీ నాయకులు పంద్రాజు సాంబయ్య ఎమ్మెల్యే రాముతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 27, వెల్దుర్తి మండలం. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రమైన వెల్దుర్తి జడ్పీ హెచ్ హైస్కూల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రం ఏర్పాటు చేశారు. రెండు రోజుల ముందుగానే ఎస్ఐ సమందర్ వలి జడ్పీ హెచ్ హైస్కూల్ ప్రాంగణాన్ని తన అధీనంలోకి తీసుకొని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సమందర్ వలి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. బూత్ పరిధిలో 144 సెక్షన్ విధించి ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, డిఎస్పీ జగదీష్ ఎన్నికల కేంద్రాన్ని తనిఖీ చేశారు. వారితో పాటు ఎస్ఐ సమందర్ వలి కూడా తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఎన్నికల సందర్భంగా రెవెన్యూ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది కూడా తమ విధులను నిర్వహించారు. ఓటర్లు క్యూ లైన్లో నించొని తమ ఓట్లు వేశారు.

## స్వామి వివేకానంద సేవా ఆశ్రమంలో ముగిసిన యోగా మొదటి బ్యాచ్ ఉత్సవాలు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 27, మాచర్ల. శ్రీ రామకృష్ణ సేవాసమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీశైలం రోడ్ లో గల స్వామి వివేకానంద సేవాశ్రమంలో యోగ మొదటి బ్యాచ్ ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులుమెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్. కే. బి ఆర్ డిగ్రీ కళాశాల కంప్యూటర్ లెక్చరర్ భారతి హాజరయ్యారు. మన దైనందిన జీవితంలో ప్రతిరోజు యోగా ,ప్రాణామయం, మెడిటేషన్ మీరు చేస్తూ ఉంటే మీలో ఉన్న శారీరిక, మానసిక సమస్యలన్నీ తొలగిపోతాయని మీ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. అంతేకాకుండా శరీరానికి వ్యాయామం ఎలా అవసరమో మనసుకు కూడా వ్యాయామం మెడిటేషన్ అని కాబట్టి తప్పనిసరిగా ప్రతిరోజు యోగ, ప్రాణామాయాలు, మెడిటేషన్ చేయాలని ఈ సందర్భంగా భారతి పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మెట్టు గోవిందరెడ్డిని ఈ సందర్భంగా ఆమె అభినందించారు శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ 2025 జనవరి 26న ప్రారంభించిన ఈ మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమం 2025 ఫిబ్రవరి 27 తేదీన ముగింపు చేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మెడిటేషన్ మాతాజీ టి.ఇందిరా దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ యోగా ఉచిత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కూడా ఎంతో కొంత అనుభూతిని పొంది శారీరక, మానసిక సమస్యలను కొంతవరకు తీర్చుకోగలిగారని, అంతేకాకుండా ఆహార విషయంలో కూడా నియమ నిబంధనలను పాటించి



ఈ శిక్షణలో పాల్గొని మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులందరూ మెడిటేషన్ మాతాజీ ఇందిరా దేవి గారిని, ముఖ్య అతిథి భారతీ మేడం ని మరియు స్వామి వివేకానంద చారిట్రబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్మ్ మెట్టు గోవింద రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం రెండో బ్యాచ్ 2025 మార్చి 3 తారీకు నుండి ప్రారంభిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. పాల్గొనదల్చినవారు వెంటనే ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు. 9440006813, 9346162835.

## ముళ్ళ పొదల పాలైన పసికందు భారమైన కన్న పేగు బంధం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 27, పల్నాడు జిల్లా, వినుకొండ.



పల్నాడు జిల్లా వినుకొండ మండలం నడిగడ్డ గ్రామ సమీపంలో గుర్తు తెలియని మగ బిడ్డను రోడ్డు పక్కన ముళ్ళ పొదల్లో పడేసిన గుర్తుతెలియని వ్యక్తులులివినుకొండ తహ సిల్దార్ సురేష్ నాయక్ తెలిపిన సమాచారం మేరకు నడిగడ్డ గ్రామం కూతవేటు దూరంలో ఇటుక బట్టిల ప్రక్కన ముళ్ళ పొదల లో చిన్నపిల్ల ఏడుపులు వినిపించడంతో అక్కడ పనిచేసే వారు అప్పుడే పుట్టిన బాబును గుర్తించారు. 108 కాల్ సెంటర్ కి సమాచారం తెలియజేయగా 108 సిబ్బంది వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి , వైద్య సహాయం అందించారు. ప్రస్తుతం పసికందు ఆరోగ్య తీవ్రంగా ఉందని తెలిపారు. నవ మాసాలు మోసి చూడాల్సిన తల్లి ఏ ఇబ్బందులకు గురై తన కడుపున పుట్టిన బాబును ముల్లపాలు చేసిందని పలువురు బాధను వ్యక్తం చేశారు. ఏ తల్లికి ఇటువంటి పరిస్థితి రాకూడదని కోరుకున్నారు.



## జైపూర్ లో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

జన సముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 27: నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, మెదక్, ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జైపూర్ లో ప్రశాంతంగా ముగిసింది, జైపూర్ లో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయ ఓట్లు 24 కు గాను 17 పోలైనట్టు, పట్టభద్రుల ఓట్లు 1095 ఓట్లకు గాను 660 ఓట్లు పోలైనట్టు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రిసైడింగ్ ఆఫీసర్ దాసరి అఖిల తెలిపారు



## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అఖండ జ్యోతి కి స్వాగతం పలికిన నాయకులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి. 27)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ లో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అఖండ జ్యోతికి స్వాగతం పలికిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాల్ యాదవ్,భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అల్వా మోహన్ రెడ్డి,ఘట్కేసర్ పిఎసిఎస్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి,ఘట్కేసర్ మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,నాయకులు పాటి మహిపాల్ రెడ్డి,బుచ్చ నాగేష్ గుప్తా,వివిధ పార్టీల స్థానిక నాయకులు పాల్గొనడం జరిగింది.



## శ్రీ అనంతపురం గంగమ్మ ఆలయానికి మానవతా అద్వర్యంలో 10 చెత్తకుండీల వితరణ

లక్కీరెడ్డిపల్లి జానసముద్రం న్యూస్ పిబ్రవరి 27

లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి మార్చి 1,2 వ తారీకులో జరగబోవు జాతర కొరకు ఆలయానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు షఫీ నాయక్ ఆధ్వర్యంలో 10చెత్త కుండీలు కార్యనిర్వాహణ అధికారి శ్రీనువాసులుకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలసుబ్రమణ్యం, కేంద్ర కమిటీ సభ్యులు ప్రసాద్ యాదవ్, అధ్యక్షులు డాక్టర్ షఫీ నాయక్, కన్వీనర్ శివయ్య, జిల్లా డైరెక్టర్ చైతన్య రెడ్డి, రక్తదాత పక్కిరయ్య, కోశాధికారి రవి శంకర్,సభ్యులు వేల్పుల రవి, ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసులు, సిబ్బంది మార్కెండేయ పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ ఓటింగ్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు

లింగపాలెం, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 27

మండలంలోని ఎమ్మెల్సీ ఓటింగ్ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని లింగపాలెం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు అన్నారు. ఈ మేరకు గురువారం శింగగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు మొత్తం 1596 ఓట్లకు గాను 1241 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని 78% పోలింగ్ నమోదయిందని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చలపతి రావు వెల్లడించారు. ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ సహకారంతో మండల గ్రామ నాయకులు కష్టపడి పనిచేసి కూటమి అభ్యర్థి గెలుపుకు సహకరించారని అన్నారు.




## బెల్ట్ షాపు పై ఎక్స్చేంజ్ శాఖ అధికారులు మెరుపు దాడి

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి. 27.

ఈ రోజు గుడ్లవల్లేరు మండలంలో అంగులూరు గ్రామంలో రాబడిన సమాచారం మేరకు ఒక బెల్టు షాపుపై దాడి చేశారు ఆ వ్యక్తి దగ్గర నుండి 180 ఎంఎల్ 22 బాటలో స్వాధీనం చేసుకుని నిందితున్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసిన సిఐ వెంకటరమణ..

## దినకూలీ అనూరాధ ప్రమాద శావత్తు మృతి

**నిరుపేద మహిళా మృతి అత్యంత బాధాకరం .**

**ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం.**

**తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**



ఓడి చెరువు,జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 27:-

ఓడి చెరువు మండలం ఇనగలూరు వద్ద దిన కూలి పని కోసం వెళ్లి రాతి కప్పు అకస్మాత్తుగా విరిగిపడి నిరుపేద కూలి అనూరాధ ప్రమాద శావత్తు మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిరుపేద మహిళా మృతి అత్యంత బాధాకరమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఓడి చెరువు మండలం చౌడంపల్లి గ్రామానికి చెందిన అనురాధ,ఆమె భర్త బండి వెంకటేష్ ది వ్యవసాయ కూలీ కుటుంబం. మృతురాలికి ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భరోసా ఇచ్చారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని తెలిపారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పోలీసులను కోరారు.





## వైసిపి కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి.

### పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి.చంద్రశేఖర్.

జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 27, పుల్లలచెరువు .

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్త కంచర్ల. వీర ప్రసాద్ ను ఎర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ గురువారం పరామర్శించారు. మండల కేంద్రమైన పుల్లల చెరువు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కంచర్ల. వీరప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి,నరసరావుపేట లోని సాయి తిరుమల ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటిపర్తి నరసరావుపేట లోని వైద్యశాలకు గురువారం వెళ్ళి పరామర్శించారు. రోడ్డు ప్రమాద వివరాలను, వీర ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు .వైద్యశాల ఎండి తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపినాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## టీడీపీ మహిళా కార్యకర్త కు ఆర్థిక సహాయం చేసిన టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 27,పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం,కారంపూడి. కారంపూడి పట్టణానికి చెందిన టిడిపి కార్యకర్త అరబోలు వరాలు కు చెందిన నివాస గృహం గత బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు కాలిపోవడంతో గురువారం టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆమెను పరామర్శించి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు తక్షణసాయంగా పదివేల రూపాయలు అందించడం జరిగింది. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని రాబోయే రోజుల్లో నివాస గృహాన్ని ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి అధ్యక్షులు చప్పిడి రాము, పట్టణ టిడిపి అధ్యక్షులు కటికల బాలకృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యులు తండా మస్తాన్ జానీ, తెలుగు మహిళా నాయకురాలు కాటంరెడ్డి నాగలక్ష్మి, మైనారిటీ నాయకులు షేక్ నన్నేసా, ఆర్యవైశ్యనాయకులు ఎస్పిఆర్ కృష్ణ, కాసుల శంకర్, బగురిశెట్టి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## రి సర్వే మ్యుటేషన్ల తీరును పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారీ యా

**2.పి.4 సర్వే ను పరిశీలించిన కలెక్టర్.**

**3.ఎస్డబ్ల్యు పిసి షెడ్ ను పరిశీలించిన కలెక్టర్.**

**తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.**

**ఫారం ఫూన్డ్ ను పరిశీలన.**

**ఎస్ డబ్ల్యుపిసి షెడ్ పరిశీలన.**

**పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం.**

జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 27, పుల్లలచెరువు. మండలంలోని పుల్లల చెరువు ,పివిపల్లి,చాపల మడుగు, చెన్నంపల్లి గ్రామాలను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గువారం సరదర్శించి పలు కార్యక్రమాలను పరిశీలించారు.ముందుగా కలెక్టర్ తమీమ్ అన్సారీ యా తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు.రీ సర్వే,మ్యుటేషన్ల తీరును ప్రత్యక్షంగా ఆన్లైన్ లో ఆమె పరిశీలించారు.అనంతరం మండలం పిడికిటివానిపల్లి నిర్మించిన ఫారం ఫండ్స్ ను కలెక్టర్ పరిశీలించారు.ఫారం ఫండ్స్ తో రైతులకు ఎంతో ఉపయోగమని,ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఉపాధిహామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు ఈ పనులను పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు.చాపలమడు గు గ్రామంలో జరుగుతున్న పి.4 సర్వే ను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పి.4.సర్వే ను సమగ్రంగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు.సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యం వహించకుండా సమగ్ర వివరాలు సేకరించాలని ఆమె అన్నారు.గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన మినీ గోకులం షెడ్లను ఆమె పరిశీలించారు.పారిశుద్ధ్య నిర్వహణ,తాగునీటి సరఫరాపై కలెక్టర్ తమీమ్ అన్సారియా గ్రామస్థులతో ముఖాముఖి నిర్వహించారు.గ్రామంలో భూముల రే సర్వే ప్రక్రియను ఆమె పరిశీలించారు.రైతుల సమక్షంలోనే రే సర్వే జరపాలని ఆమె స్పష్టం చేశారు.రోజువారీ సర్వే ప్రగతి,సబ్ డివిజన్ మ్యుటేషన్ల పై ఆమె ఆరా తీశారు.అనంతరం చాపలమడు గు పంచాయతీ లోని చెన్నంపల్లె హ్యాబిటేషన్ లోని ఎస్ డబ్ల్యుపిసి షెడ్లను కలెక్టర్ తమీమ్ అన్సారియా పరిశీలించారు.షెడ్లు పూర్తిస్థాయిలో వినియోగం లో లేకపోవడంతో ఆమె పంచాయతీ కార్యదర్శిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల్లో వినియోగం లోకి తీసుకుని వచ్చి తనకు నివేదిక పంపాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈ ఓ చిరంజీవి,ద్వామా పిడి జోసఫ్ కుమార్,డిపివోవెంకట నాయుడు,సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్బాషా,మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్,హౌసింగ్ డీఈ సురేష్ బాబు,వెలుగొండ ప్రాజెక్ట్ డిప్యూటీ కలెక్టర్,తహసీల్దార్ చిరంజీవి,ఎంపిడివో వసంతరావు నాయక్,ఈవోఆర్డీ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధి కారిపై దాడికి యత్నించిన పలువురి పై కేసు నమోదు

జనసముద్రం న్యూస్, భీమారం ఫిబ్రవరి 27: మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ దాంపూర్ బీట్ పరిధిలోని వాగు నుండి మంగళవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గడిగొప్పుల బాణేష్ విధులలో భాగంగా అక్కడకు వెళ్లగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న భూక్య రాజ్ కుమార్ నాయక్, భూక్య శ్రీనివాస్, భూక్య బలరాం, భూక్య అనిల్ (ట్రాక్టర్ డ్రైవర్) భూక్య దేవ్, రాజేష్, ధారావత్ వంశీ కలిసి తమ విధులకు ఆటంకం కలిగిస్తూ తమతో దురుసుగా ప్రవర్తించి, తమ ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ తో ఢీ కొట్టి దాడికి యత్నించినట్టు, దౌర్జన్యంగా ట్రాక్టర్ ను తీసుకెళ్లినట్టు గురువారం దాంపూర్ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గడిగొప్పుల బాణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు భీమారం ఎస్సై కే శ్వేత తెలిపారు



**మార్చి 1న ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్టీ.గుల్షన్ పిలుపునిచ్చారు.**

కొడంగల్ మండల్ ఫిబ్రవరి 27 జనసముద్రం న్యూస్.

మార్చి 1వ తేదీకి పార్టీ ఏర్పడి 67 వసంతాలు పూర్తి చేసుకుకోనుందన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం 11 గంటలకు కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ జెండా ను ఆవిష్కరించునున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ రోమన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.సర్తజ్ హుస్సేన్, షేక్ అజర్, ఎండీ. షానవాజ్ హుస్సేన్, సయ్యద్ అర్షద్ అలీ ఖద్రి పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించి కూలీలకు పనులు కల్పించాలి

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.27)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను అన్ని గ్రామాలలో ప్రారంభించి వ్యవసాయ కూలీలకు,గ్రామీణ పేదలకు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,పనులు ప్రారంభించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి,డి.ఆర్.డి.ఏ,టి. నాగిరెడ్డికి మెమోరాండం ఇచ్చినారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ జిల్లాలో వేలాదిమంది రోజు పనులు కల్పించాలని అధికారులకు మొరపెట్టుకుంటే కేవలం కొంతమందికే ఉపాధి హామీలో పనులు కల్పిస్తే మిగతావారు ఏమి పనులు చేసి తమ కుటుంబాలను పోషించుకుంటారని ప్రశ్నించారు.ఇప్పటికే గ్రామాలలో వ్యవసాయ పనులు,ఇతర పనులు చేయడానికి లేక డబ్బులు రాక తమ కుటుంబాలను పోషించుకునే మార్గం లేక అర్ధాకలితో అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలపైన కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నదని,ఈ పనులే చేయాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆంక్షలు పెట్టడం కూడా కరెక్ట్ కాదని అన్నారు.కూలీలు



ఎక్కువ మొత్తంలో పాల్గొని పనులు చేయడానికి వివిధ పనులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పని చూపించాలని,జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు.రానున్న వేసవిలో పని ప్రదేశాల్లో కూలీలకు టెంటు, మంచినీరు సౌకర్యం,మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని,సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని,రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి,జిల్లా నాయకులు వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి -27తొర్రూర్ లో గురువారం స్థానిక శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయం పాటి మీద తొర్రూర్ లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాతా శ్రీ గోవిందమాంబ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ పూజా కార్యక్రమాలలో భాగంగా ఉదయము 5గంటల నుండి స్వామివారి సుప్రభాత సేవ ఆలయ మూర్తులకు అభిషేకం మరియు ఆ యొక్క మహా శివునికి రుద్రాభిషేకం బిల్వార్చన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి సహస్ర నామార్చన సరస్వతి దేవి పూజ మహా నివేదన మంత్రపుష్ప తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలతో అలాగే సాయంత్రం 6 గంటల నుండి స్వామివారి కల్యాణ మహోత్సవం లో భాగంగా గణాధిపతి పూజ పుణ్యాహవాచనం అంకురారోపణము బ్రహ్మకలశస్థాపన మాత శ్రీ గోవిందమాంబ దేవి శ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవము అంగరంగ మహా వైభవోపేతంగా జరిగినది అనంతరము రాత్రి 12 గంటలకు ఆ యొక్క మహా శివునికి లింగోద్భవ కాలంలో రుద్ర నమక చమక పారాయణలతో రుద్రాభిషేకం జరిగినది ఇత్యాది కార్యక్రమాలకు ప్రధాన ఆధ్వర్యులు లలితాంబికా వేద విద్యాలయం కంటాయపాలెం ప్రధానోపాధ్యాయులు బ్రహ్మశ్రీ ఇటికేల విశ్వప్రకాశాచార్యులు వారి శిష్య బృందం మరియు ఆలయ అర్చకులు రామగిరి విక్రమ్ శర్మ రాగి భాస్కరాచార్యులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి మూలవిరాట్ స్వామివారికి అమ్మ వారికి పట్టు వస్త్రాలు రాగి శ్రీనివాస్ శ్రీదేవి దంపతులు సమర్పించినారు గణపతి సరస్వతి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అలుగోజు చంద్రశేఖర ఆచారి హేమలత దంపతులు ఉత్సవ మూర్తులకి పట్టు వస్త్రాలు ఇటికేల రాధాకృష్ణమాచార్యులు మమతా దంపతులు సమర్పించినారు అమ్మవారికి పుస్తె మట్టలు బోగోజు సదానంద చారి జయరేక మారోజు బిక్షమాచారి కనకమ్మ ఇటికేల రాధాకృష్ణమాచార్యులు మమతా దంపతులు



సమర్పించినారు ఈ కార్యక్రమంలో మాత శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షులు కల్లూరి నాగేంద్ర చారి ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి పూర్ణాచారి కోశాధికారి అలుగోజు చంద్రశేఖరాచారి ఉపాధ్యక్షులు బోగోజు సదానందచారి పబ్బోజు వెంకటాచారి సహాయ కార్యదర్శులు అబ్బనపురి పూర్ణాచారి రాగి శ్రీనివాస చారి గజ్జల వెంకటేశ్వర్లు మరియు ఆలయమహిళా ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఇటిక్కేల విజయలక్ష్మి సిరికొండ సరస్వతి కల్లూరి కళావతి మరియు మహిళా కమిటీ సభ్యులు అల్లోజు ఉప్పలచారి పబ్బోజు కళాధరాచారి అల్లోజు సత్యనారాయణ చారి సల్వోజు దేవేంద్ర చారి కాసోజు శ్రీనివాసాచారి బోల్లోజు నాగేంద్ర చారి పూసల భాస్కరాచారి ముత్తోజు కోటేశ్వర చారి మారోజు కొండయ్య చారి మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తునికాకు సేకరణ ప్రభుత్వమే చేపట్టాలి ఏఐకేఎంఎస్ డిమాండ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 27

మహబూబాబాద్ జిల్లాలో తునికాకు సేకరణ రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 ఆకుల కట్టకు 6 రూపాయల చొప్పున చెల్లించాలని తునికకు ఖల్లం మీద జరిగే అన్ని రకాల పనులకు కూలి రేట్లు ఉల్టా పల్టా రేట్లు పాత రేట్ల మీద 30% అదనంగా పెంచాలని పెంచి ఇవ్వాలని కల్లేదార్లు గిర్దావార్ల జీతాలు లోడింగ్ అన్ లోడింగ్ వంటి అన్ని రకాల పనులకు పాత రేట్లపై అదనంగా 30% ధరలను పెంచి ఇవ్వాలని తునికాక సేకరణ సందర్భంగా సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని ప్రాణాలు కోల్పోయిన వారికి 25 లక్షల దెబ్బ తగిలిన వారికి రెండు లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని పెండింగ్ లో ఉన్న బోనస్ వెంటనే చెల్లించాలని తదితర డిమాండ్లతో అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అటవీ అధికారి డీఎఫ్ఓ ఆఫీస్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమమును ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజు దేవేందర్ లు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో ప్రధాన పంటగా కొనసాగుతున్న తునికాకు పంటకు తునికాకు టెండర్లను ఇప్పటికే నిర్వహించి ప్రూనింగు పనులు నిర్వహించాలి కానీ రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు టెండర్లను నిర్వహించలేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య%శీ%గా వ్యవహరించకుండా స్పందించి వెంటనే కాంట్రాక్టర్లను ఆహ్వానించి టెండర్లను వేయాలని కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే రాష్ట్ర




ప్రభుత్వమే నేరుగా తునికాకు ను సేకరించాలని ప్రూనింగ్ పనులను ప్రారంభించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివాసి ప్రజల జీవనోపాధి పై దెబ్బ తినకుండా వారికి అండగా నిలవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండారి ఐలయ్య అధ్యక్షత వహించగా నాయకులు ఊడుగుల లింగన్న చింత వెంకన్న బట్టు నాగేశ్వరరావు జంగిల్ ఓనర్స్ అన్న రామచంద్రుని మురళి కోడి నరసన్న జంగిలి సోమ నరసాన్న దేవబంగు భిక్షం ఇరుగు నాగన్న చిర్ర యకన్నా అన్నారపు హనుమంతు ఎస్ కే బాబు మట్టిపెల్లి వీరభద్రరావు అంజన్న పూణేం పాపారావు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్:





జనసముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 26: నిజామాబాద్, అదిలాబాద్, మెదక్, కరీంనగర్, ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి, భీమారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో టీచర్స్ 12 ఓట్లకు గాను 12 ఓట్లు పోలైనట్టు, పట్టభద్రుల ఓట్లు 291 కి 201 ఒక ఓట్లు పోలైనట్టు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి అతిష్ కుమార్ తెలిపారు, పోలింగ్ కేంద్రం వద్ద జరుగుతున్న ఓటింగ్ సరళని భీమారం ఎస్సై కే శ్వేత భీమారం తహసిల్దార్ సదానందం పరిశీలించారు



**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోండి ఎమ్మెల్యే జారె**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జనసముద్రం న్యూస్. దమ్మపేట మండలంలో ప్రధాన రహదారులపై పలు చోట్ల స్పీడ్ హంప్స్ (స్పీడ్ బ్రేకర్స్) ఆర్ ఎం బి వారి ఆధ్వర్యంలో నిర్మిస్తుండగా వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆ శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన రహదారులపై మాత్రమే కాకుండ అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా సాధారణ రహదారులపై కూడా స్పీడ్ హంప్స్ ఏర్పాటు చేయాలన్నారు పాఠశాలలు దేవాలయాల వద్ద ప్రమాదకర మూలమలుపులు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు అలాగే ప్రమాదం జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.



## ఆజాద్ ఉద్యమ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

జనసముద్రం రామక్రిష్ణపూర్ చంద్రశేఖర్ అజాద్ స్ఫూర్తిని యువత పుణికి పుచ్చుకోవాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు,అడ్వకేట్ రాజలింగు మోతె అన్నారు.గురువారం చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా రామకృష్ణాపూర్ సంఘం కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ ఉద్యమకారుల్లో స్వర్గీయ చంద్రశేఖర్ ఆజాద్ ముందు వరుసలో ఉంటారన్నారు.తెల్ల దొరల గుండెల్లో రైలు పరిగెత్తించిన సాహసోపేత విప్లవ పంథా ఆజాద్ సొంతమని అన్నారు. దేశభక్తిని అణువణువునా నింపుకొని నా చావు నా చేతుల్లోనే ఉందని శత్రువుల చేతుల్లో చావనని అని శపథం చేసిన దీశాలి ఆయన అని అన్నారు.ఆజాద్ ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులు కల్లూరి క్రాంతి పాల్గొన్నారు.



## సివిల్ సమస్యలపై వినతి పత్రం అందజేత

జనసముద్రం మందమర్రిమందమర్రి ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ లో పరిమనెంట్ కార్మికుల సంఖ్యను పెంచాలని, ఎండాకాలంలో ఓసీలలో ఇచ్చిన విధంగా సివిల్ అవుట్ డోర్ లో పనిచేస్తున్న వారందరికీ మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని, ఫిల్టర్ బెడ్ లలో పంపు డ్రైవర్లకు టార్చ్ లైట్లు ఇవ్వాలని,వాల్వ్ చాంబర్లలో ఇసుక నింపి స్పిండిల్ ఎత్తు పెంచాలని,చాలా రోజులుగా పనిచేయని మినరల్ వాటర్ ప్లాంట్ ను రిపేరు చేయించి అందుబాటులోకి తీసుకొని రావాలని కోరుతూ సివిల్ ఎస్.ఈ.రాము కి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్. వెంకట స్వామి,సివిల్ పిట్ సెక్రటరీ ఆగిడి.రాజ్ కుమార్ పంజా.ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డిలు ఉన్నారు.



### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన పులిగిల్ల బాలయ్య ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటి చైర్మన్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మరియు టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య గారి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాదులోని క్యాంప్ ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా ఎంపీ గారిని కలవడం జరిగింది.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చేసినందుకు రాహుల్ గాంధీ నాయకత్వం లో వారి ఆలోచన విధానంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగలను జరిగి నందుకు ముఖ్యమంత్రి భువనగిరి ఎంపీ కూడా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ బర్రె రాజ్ కుమార్ భువనగిరి మండలం చైర్మన్ బుచ్చల మైసయ్య మరియు పెద్ద అంబర్పేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు రాజి రెడ్డి తదితరులు కలవడం జరిగింది.



### ప్రశాంతంగా ముగిసిన యం.యల్.సి. పోలింగ్.

### ఉత్సాహంతో ముందు కు వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న యువత.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 27 ఫిబ్రవరి

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో గల ప్రముఖ వ్యాపార కేంద్రం జమ్మికుంట డిగ్రీ కళాశాల లో యం.యల్. సి. పోలింగ్ ఏర్పాటు చేశారు. జమ్మికుంట (టౌన్) లోని డిగ్రీ (గ్రాడ్యుయేట్) పూర్తి చేసుకున్న యువతీ యువకులు ఉత్సాహం కనబరిచారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు కూడా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు తమ సమస్యలను నివృత్తి చేసే నాయకుడు కావాలని కోరారు. గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న విషయం విధితమే. ప్రశ్నించే గొంతుక, మేధావి నాయకుడు అసెంబ్లీలో అడుగు పెట్టి నిరుద్యోగ యువతకు భరోసనివ్వాలని కోరుతున్నారు. పోలీసులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీ ఏజెంట్లు పాల్గొని పోలింగ్ ను ప్రశాంతంగా ముగిసే విధంగా సహకారం చేశారు.



## శివాలయంలోశివ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –మహాశివరాత్రి సందర్భంగా భువనగిరి పట్టణంలోని శివానగర్ శివాలయంలో మహా అన్నదాన పట్టణంలోని గుట్ట కింది శివాలయంలో శివా యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శివ యూత్ సభ్యులు డాకూరిప్రకాష్ నాగారం శంకర్ ఇండ్ల శ్రీనివాస్ దాతలు వాసం శంకర్ ఇండ్ల అక్కమ్మ డాక్టర్ కొండ సోమయ్య మడిచర్ల కృష్ణ యాదవ్ హరిహర ఆప్టికల్స్ఎలుముల భాస్కర్ గోర్రంకలప్రవీణ్ ఆరేపల్లి భువనేశ్వర్ తాడూరి బిక్షపతి పిల్లి సాయి యూత్ సభ్యులు శ్రీపతి నరేష్ డాకురి చందు మొగిలి పాక ఫ్రేమ్ ఆడపు బాలు ఆడెపు భాను భువనగిరి హరీష్ శ్రీపతి కుమార్ కోయేడి శివ తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు కూలీల హక్కులకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పోరాటం

**ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు - తక్షణ చర్యలు తీసుకోవాలి..**

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెళ్ళి కృష్ణ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్.**

**తునికాకు ధర నిర్ణయించాలి - కూలీల న్యాయమైన డిమాండ్**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 27 మహబూబాబాద్ జిల్లా గూడూరు: ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు సేకరణ ఆలస్యమవుతున్న నేపథ్యంలో, 50 ఆకుల కట్టకు కనీసం ?6 ధర నిర్ణయించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం టెండర్లు వెంటనే పిలవకపోతే తునికాకు కూలీలు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారు. "ఈ కూలీలు పల్లెలకు మించిన నగరాల వెలుగులు చూడలేరు. కాలువలు, అడవులు, కొండల మధ్య జీవనం సాగిస్తున్న వీరికి ప్రభుత్వం కనీసం మద్దతు ధర ఇవ్వడంలోనైనా జాప్యం చేయకూడదు" అని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆరెళ్ళి కృష్ణ అన్నారు.పెండింగ్ బోనస్ విడుదల చేయాలి – సిపిఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ డిమాండ్.హక్కుగా రావాల్సిన బోనస్ ప్రభుత్వ ఆఫీసుల్లోనే ఆగిపోయిందని నాయకులు ఆరోపించారు. "మునుపటి సంవత్సరాలకు సంబంధించిన బోనస్ ఇప్పటికీ చెల్లించలేదు. కూలీల రక్తం పిండుకుని, వారి సంపాదనను ప్రభుత్వం నిలిపివేయడం ఎంతవరకు న్యాయం?" అని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్ ప్రశ్నించారు. "ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకపోతే, సిపిఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో తునికాకు కూలీలతో రోడ్లపై పోరాటం చేస్తాం" అని నేతలు హెచ్చరించారు.తునికాకు కూలీల భద్రత కోసం ప్రత్యేక చర్యలు అవసరం."ప్రతి ఏడూ వడదెబ్బ, వన్యమృగాల దాడుల్లో కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారు. మరణించిన వారి కుటుంబాలకు కనీసం ?25 లక్షల ఎక్స్గ్రేషియా



ఇవ్వాలి" అని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. "ప్రభుత్వం ఈ కూలీల త్యాగాన్ని గౌరవించాలి. ఆదివాసీలను పట్టించుకోకపోతే, ఉద్యమం తప్పదు" అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు హెచ్చరించారు.ప్రభుత్వాలపై సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ తీవ్ర విమర్శలు..ఈ ప్రభుత్వం కార్పొరేట్ లాబీలతో చేతులు కలిపి, ఆదివాసీ భూములను, సంపదను దోచుకుంటోంది. తునికాకు కూలీలు పేదరికంలో కూరుకుపోతుంటే, ప్రభుత్వాలు ఆదాని–అంబానీలను ముందుకు నడిపిస్తున్నాయి" అని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు మండిపడ్డారు. "ప్రజల హక్కులను కాపాడకుండా, పాత పాలకుల తీరును కొనసాగిస్తే, ప్రజలు మరోసారి తగిన బుద్ధి చెబుతారు" అని హెచ్చరించారు. తహసీల్దార్కు వినతిపత్రం – తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్.సదస్సు ముగిసిన తర్వాత సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గూడూరు తహసీల్దార్కు తునికాకు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. "ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోకపోతే, కూలీలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతాం" అని స్పష్టం చేశారు.సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఉద్యమం మరింత ఉద్ధృతం.ఈ సదస్సులో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెళ్ళి కృష్ణ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాప్ రెడ్డి, జిల్లా నాయకులు ఎస్.కె మదార్, రణధీర్, కేసముద్రం భాస్కర్ రెడ్డి, భూక్య శంకర్, వీరమల్ల ఉమ, భూక్య సోమేశ్ తదితరులు పాల్గొన్నారు. "ప్రభుత్వం తునికాకు సమస్యలపై స్పందించకపోతే, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతాయి" అని నేతలు హెచ్చరించారు. "తక్షణమే తునికాకు టెండర్లు పిలిచి, ధర నిర్ణయించాలి. లేనిపక్షంలో ఈ ప్రభుత్వం ప్రజల కోపానికి గురికావాల్సి వస్తుంది" అని స్పష్టం చేశారు.

# మహిళలపై జరిగే హింసకు వ్యతిరేకంగా పోరాడుదాం

# మార్చి 1 నుండి 8 వరకు జరిగే మహిళ దినోత్సవం జయప్రదం చేయండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 27

మహబూబాబాద్ జిల్లాలో ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు)దేశంలో రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకు జరుగుతున్న హత్యలు అత్యాచారాలు కు వ్యతిరేకంగా మహిళలు ,ప్రగతిశీల శక్తులు ,ప్రజాస్వామ్యవాదులు ఉద్యమించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పూకే పద్మ పిలుపునిచ్చారు. నేడు జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవన్లో పి ఓ డబ్ల్యు జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా అనేక సంక్షోభాలు, సమస్యల మధ్య జరుపుకుంటున్నారు. అర్ధ భూస్వామ్య, పితృ స్వామిక వ్యవస్థలో సమాజంలో కుటుంబంలో నిరంతరం హింస అణచివేత కొనసాగుతోంది. ముఖ్యంగా దళితులు, మైనారిటీలు వర్గాలకు చెందిన మహిళలు దాడులకు గురవుతున్నారు. కులాంతర, మతంతర వివాహాలు చేసుకున్న మహిళలపై విపరీతమైన దాడులు చేస్తున్నారు .మరి ముఖ్యంగా 2014 కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినటువంటి ఇవి మరింతగా జరుగుతున్నాయి. వీటన్నిటికీ వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని అదేవిధంగా హైదరాబాదులో జరిగే 72 వ ప్రపంచ స్థాయి అందాల పోటీలను నిర్వహించకుండా అడ్డుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆత్మగౌరవం దేశ రక్షణ కోసం పోరాడే పాలస్తీనా మహిళలకు ఈ సందర్భంగా విప్లవ జేజేలు



తెలియజేశారు. ప్రపంచ మహిళల ప్రజాస్వామ్య పోరాటాల మమేకం కావాలని, రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక హక్కులను పునరుద్ధంరింప చేయాలని ఊపాను రద్దు చేయాలని పిలుపునిచ్చారు.ఇంకా ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు తిరుపతమ్మ, గుజ్జు కృష్ణవేణి తుడుం అనురాధ, ఎండి కవిత,పొన్నం రమ, బట్టు బిన్నమ్మ శివారపు శారద ఎస్కే యాకమ్మ ఉడుగుల కనకమ్మ,కందుకూరి యశోద లు పాల్గొన్నారు

# మార్చి 1 తేదిన మాదిగల అమర వీరుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**డప్పులు కొనండి కళాకారులను గుర్తించండి**

**లక్ష డప్పులు వేయి గొంతుకలు విజయవంతం చేయండి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 27

మహబూబబాద్ జిల్లాలో స్థానిక ఓసి క్లబ్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహబూబాబాద్ జిల్లా సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి.రమేష్ మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీ ఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పిరయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కోసం అతి త్వరలో జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ప్రతి మండల కేంద్రం నుంచి అత్యధికంగా మాదిగలు మాదిగ ఉప కులాలు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి ఎస్సీలలో ఉండబడిన 59 ఉప కూలాలకు రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కేలా మంద కృష్ణ మాదిగ గారి ఉద్యమానికి ప్రతి ఒక్కరూ అండదండలుగా నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మిర్యాల శ్రీను మాదిగ ఎం ఎస్ పి జిల్లా అదికా,ర ప్రతినిది మిడతపల్లి. యాకయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అదికార ప్రతినిది పోలెపాక .ప్రవీణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు.రవి మాదిగ, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు కత్తుల. రేణుక మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి . పాష రాష్ట్ర నాయకులు



చలగోళ. వేంకన్న గౌడ్, ఎం ఎస్ పి జిల్లా నాయకులు గంట.శ్రీనివాస్ మాదిగ msf జిల్లా కన్వీనర్ వడ్ల కొండ ప్రసాద్ మాదిగ దురు.శ్రీపాలు మాదిగ,మంద వెంకన్న, ఐనాల.వెంకన్న మాదిగ తెలురి.శ్రీనివాస్ మాదిగ సొమరపు.లింగయ్య మాదిగ బిర్రు. యుగంధర్ మాదిగమల్లెపాక. మధు మాదిగ తుళ్ళ.వెంకన్న మాదిగ అంజిబాబు మాదిగపులి.సతీష్ మాదిగకందిపాటి. వెంకటేష్ మాదిగకందిపాటి. భిక్షపతి మాదిగ మందుల. పరుశరాములు మాదిగగుజ్జునూరు.నరేష్ మాదిగ కొత్తపల్లి.వెంకన్న మాదిగ



## ఫోటో గ్రాఫర్ బండారు శ్రీను గౌడ్ కు చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 27

మహబూబబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బండారు శీనుకు ఇటీవల పక్షవాతం వచ్చి వరంగల్ హాస్పిటల్ నుండి తిరిగి ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి గురువారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు...అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, ఇకనుండి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఫిజియోథెరపీ ద్వారా త్వరగా కోలుకుంటావని, ఇక నుండి అన్ని విధాల మా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు... ఈ కార్యక్రమంలో చీకటి కిరణ్,బండారు గోపి పబ్బతి సారంగం, మోరపాక యాకయ్య, రేగుల వెంకటరమణ, ఎసల్ల సత్యనారాయణ, చాగంటి శ్రీను,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కోటగడ్డ శివాలయంలో మహా అన్నదానకార్యక్రమం

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 27 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోటగడ్డ కాకతీయుల కాలంలో నిర్మించిన పురాతన శివాలయంలో మహా శివరాత్రి సందర్భంగా బుధవారం పార్వతి పరమేశ్వర్ల కళ్యాణం ఆలయ నిర్వాహకులు కుంజ బిక్షం, పసనాది వెంకన్న ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది. వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజాధిక కార్యక్రమాలు నిర్వహించి కల్యాణ వేడుకను తిలకించారు. గురువారం నాడు బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ మరియు పార్టీ శ్రేణులు ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మరియు కంబాల ముసలయ్యల ను సన్మానించారు. అనంతరం ఆలయం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నూతక్కి మధుసూదన్ రావు, నల్లబెల్లి శ్రీను మరియు ఆలయ కార్యనిర్వాహక సంఘం తో పాటుగా యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్.

జన సముద్రం న్యూస్ , పినపాక, ఫిబ్రవరి 27.

తెలంగాణలో టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు సాగింది. 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు అనుమతి యిచ్చారు . వరంగల్- నల్లగొండ- ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో 94.28 శాతం పోలింగ్ నమోదు అయింది. 35 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 33 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్, మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి , ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రమేష్ ,గణపతి సందర్శించారు.



## జిల్లా పరిధిలో ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు:

## జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 27

మహాబూబబాద్ జిల్లాలో పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ సందర్శించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు మరియు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారుల కు మరియు సిబ్బందికి ఎస్పీ గారు భద్రత పరమైన పలు సూచనలు చేశారు.ఎస్పీ వెంట ఎస్ బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, టౌన్ ఇన్స్పెక్టర్ దేవేందర్ ఉన్నారు



## ఘనంగా శివరాత్రి వేడుకలు అన్నదానం

జన సముద్రం న్యూస్ కోహెడ ఫిబ్రవరి 27 (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని అతి పురాతన శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి.ఆలయ వంశపారంపర్య అర్చకులు జనమంచి చిత్తారిశర్మ, జనమంచి విశ్వనాథ శర్మ నేతృత్వంలో 1000 సంవత్సరాల శ్రీ శంభు దేవాలయం శివరాత్రి మహోత్సవాల సందర్భంగా శాంభవి శంభు కళ్యాణం మహోత్సవం వైభవంగా జరిగింది. శ్రీ శంభు దేవాలయం శివరాత్రి మహోత్సవాల కు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయం 4గం నుండి భక్తులు దర్శించారు. విశేషంగా గురువారం రోజున అన్నప్రసాద వితరణ వైభవంగా జరిగిందని చైర్మన్ జనమంచి సీతారామ శర్మ ద్వివేది తెలిపారు. త్వరలోనే 1000 సంవత్సరాల నాటి శంభు దేవాలయం సంపూర్ణంగా రాతితో పునర్నిర్మాణం పనులు ప్రారంభిస్తామని తెలిపారు. దాతలు సహకారం అందించాలని కోరారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయులు

మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం ఫిబ్రవరి 27 గంగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.మండల కేంద్రములో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం లో తమ ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ఉపాధ్యాయులు గంగారం మండల కేంద్రములో ఉన్న మొత్తం 39 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లకు గాను 39 ఓట్లు పోలినట్లు ప్రిసైడింగ్ అధికారి తెలిపారు.పోలింగ్ కేంద్రం దగ్గర ఓటింగ్ జరుగుతున్న సరళిని గంగారం ఎమ్మార్వో పి.సత్యనారాయణ పరిశీలించారు.



## మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.27)

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం సందర్శించి,తనిఖీ చేశారు.సంస్థలో జరుగుచున్న పనులను గూర్చి కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డిని వివరాలను అడిగి తెలుసుకున్నారు.రికార్డులను పరిశీలించారు.సిబ్బందితో వివిధ పనుల గూర్చి,పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఆయా పనులపై కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు.

## ఇసుక అక్రమ రవాణాకు

## పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు:

జనసముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 27: భీమారం రిజర్వ్ ఫారెస్ట్ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న భీమారం గ్రామానికి చెందిన జెసిబి ఓనర్ మెండేపున్నం, ట్రాక్టర్ ఓనర్ కాల్వమధుకర్ పై కేసు నమోదు చేసినట్టు మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి జి రత్నాకర్ రావు తెలిపారు, మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి జి రత్నాకర్ రావు మాట్లాడుతూ అటవీ భూములలో అక్రమంగా ఇసుక మట్టి తవ్వకాలు చేపట్టినచో వాహనాలను సీజ్ చేసి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయబడతాయి అన్నారు, వారి వెంట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ భీమారం జి సుధాకర్, భీమారం బీట్ ఆఫీసర్ శివకుమార్ ఉన్నారు



## మహాశివరాత్రి సందర్భంగా

## బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో శివపాతాక జెండా ఆవిష్కరణ.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి హౌసింగ్ బోర్డ్ లో గల శాఖలో మహాశివరాత్రి సందర్భంగా శివ పతాక జెండా ఆవిష్కరణ జరిగింది. ఇన్చార్జి బికే చంద్ర అక్కయ్య మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ సంస్థ స్థాపించి నేటికీ 89 సంవత్సరాలు పూర్తయిందని స్వయంగా పరమశివుడు ద్వారా స్థాపించబడినటువంటి ఈ సంస్థ మానవాళికి ఎన్నో ఆధ్యాత్మిక సేవలు ఉచితముగా అందిస్తూ ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కృషి ఐటిఐ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారు కార్యక్రమంలో పాల్గొని విశ్వంలో శాంతి స్థాపన కోసం బ్రహ్మకుమారిస్ పనిచేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఎం బాలేశ్వర్, బికె రామేశ్వర్, ఎం శ్రీనివాస్, బ్రహ్మచారి, బికె ముత్తిరెడ్డి, బికె అరుణ, ప్రేమలత, సరస్వతి, లావణ్య, విద్యాసాగర్ మొదలగు వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## పట్టభద్రులు, ఉపాధ్యాయ

## యం.యల్.సి. పోలింగ్ లో బడి పంతులు.

### ఇల్లందకుంట ఉన్నత పాఠశాలలో సవ్యంగా సాగిన పోలింగ్.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 27 ఫిబ్రవరి

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో గల ఇల్లందకుంట మండలం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట లో పట్టభద్రులు, ఉపాధ్యాయ యం.యల్.సి. పోలింగ్ సవ్యంగా సాగింది. ఈ పోలింగ్ కేంద్రంలో నిరుద్యోగ యువతీ,యువకులు, గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన యువత తో పాటుగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు పాల్గొని తమతమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, సుదూర ప్రాంతంలో ఉద్యోగ విధులు నిర్వహించే వారుస్థానికంగా ఓటు హక్కు ఉండడంతో, స్థానిక వాస్తవ్యులు కావడంతోఇల్లందకుంట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సకాలంలో చేరుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రం నుండిప్రభుత్వం కల్పించిన ప్రత్యేక సెలవు (స్పెషల్ లీవ్ పర్మిషన్) తో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, టి.జి.బి.టి.యఫ్. రాష్ట్ర అధ్యక్షుడు రాం.రాజయ్య మరియు తన సతీమణి రాం.పద్మ (దంపతులు) తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు.

## వచ్చేనెల 16, 17, 18 తారీకుల్లో కోదాడ లో జరగనున్న రాష్ట్రస్థాయి

## ప్రభుత్వ పెన్షనర్ల క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలని

## రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

గురువారం క్రీడలకు సంబంధించిన గోడపత్రికను మంత్రి తో పాటు రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నివాసంలో జరిగిన సమావేశంలో ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు రాష్ట్రస్థాయి క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించటం సాహసోపేతమైన చర్యగా అభివర్ణించారు. ఈ ఘనత సీతారామయ్యకు కోదాడ పెన్షనర్ల సంఘానికి దక్కుతుందన్నారు. పెన్షనర్లలో ఉత్సాహం నింపటానికి ఇలాంటి కార్యక్రమాలు తీసుకోవడం పట్ల అభినందించారు. క్రీడల నిర్వహణకు తన సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రెండు సంవత్సరాల క్రితం రిటైర్ అయిన ఉద్యోగులకు కూడా ఇంతవరకు బెనిఫిట్ అందలేదన్న విషయాన్ని మంత్రి కి వివరించారు. పిఆర్సి, పెండింగ్ డి ఏ లు తదితర సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలన్నింటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి త్వరితగతిన పరిష్కారమయ్యేటట్లు కృషి చేస్తానని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, పెన్షనర్ల సంఘం నాయకులు దేవదానం, ఎంఎస్ఎన్ రాజు, వీరబాబు, చంద్రశేఖర్, తాటి ప్రభాకర్ రెడ్డి, చంద్రయ్య ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో

## అన్నదానం ప్రారంభించిన టౌన్ సిఐ సురేష్ కుమార్..

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ı

భువనగిరి పట్టణంలోని పచ్చల కట్ట సోమేశ్వర ఆలయం లొ అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిగా పట్టణ టౌన్ సిఐ సురేష్ కుమార్ ఆసిలయ కమిటీ చైర్మన్ కొల్లోరి రాజు డీఎన్ చారి. కాలేరు లక్ష్మణ్. నాగరాజు పంతులు గ్యాస్ చిన్న సంగీత కళ్యాణ్ ప్రభాకర్ ,రవి, దేవేందర్ వేణు, తదితరులు పాల్గున్నారు.



## ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతి

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఫిబ్రవరి 27 మెదక్ జిల్లా

చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లిన మహిళ ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలంలోని సూరారంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై నారాయణ గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన సావిత్రి (39) బుధవారం ఉదయం చెరువులో బట్టలు ఉతకడానికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళింది. రాత్రి అయిన ఇంటికి తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు చెరువుగట్టు వద్ద గాలించగా నీటిలో సావిత్రి మృతదేహం లభ్యమయింది. మృతురాలి భర్త దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.





## శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయం నుండి

## శివపార్వతుల పల్లకిలో ఊరేగింపు,అన్న ప్రసాద వితరణ.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జన సముద్రం దినపత్రిక ఫిబ్రవరి 27 ఉప్పల్ ఇంచార్జ్:-

ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో రాత్రి జరిగిన శివపార్వతుల కళ్యాణ మూర్తులను ఉప్పల్ పూర వీదులలో పల్లకి లో ఊరేగించి,మరియు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయంలో సభ్యులు ఉప్పోజి బలవంత చారి, బిక్ష పతి,రాజు గోపాల చారి,ఈశ్వర్,శ్రీను,మధు,విజయ్,పల్లెర్ల గోపి,చిరంజీవి,చోల్లేటి పురుషోత్తం,శ్రీధర్,రాజ మల్లేశ్ చారి,మహంకాళి నరసింహ ముదిరాజ్,శమిర్ పేట హనుమంతు రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్,శ్రీనివాస్ రావు,పి.రామేశ్,తీగ విఠల్ రావు, నర్సింగ్ రావు,మామిల్ల బాల్ రాజు,సురేష్, కుమ్మరి నర్సింగ్, శ్రీనివాస్,మల్లేశ్,మహేష్, సంతోష్, సాయి,శివ, ఉపేందర్, గౌతమ్,ప్రశాంత్,నవిన్ గౌడ్, మరియు,శ్రీకాంత్ చారి,పాపయ్యమల్లేశ్,ముదిగొండ రవి,జంగయ్య, తురాయి దాస్, కృష్ణ,నరసింహ చారి, బాల్ రాజు, కృష్ణ,మొహన్ రెడ్డి,పసుపు నెటి రమేష్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,గౌతమ్ చారి,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.